RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జనవరి : 07 మంగళవారం సంపుటి : 29 సంచిక : 06




## రాయవరం చెరువు లో ఆక్రమణలు తొలగింపు

# 9 న టిడిపిలో చేరనున్న ఏఎంసి మాజీ చైర్మన్ గుంటక



### - స్వంత గూటికి చేరడం సంతోషంగా ఉంది

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 06): వైసిపి కి ఇటీవల రాజీనామా చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి తన అనుచరులతో కలసి ఈ నెల 9 న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరనున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సన్నిహితులతో పాటు మున్సిపల్ మాజీ ఇన్చార్జి చైర్మన్ ఎస్ కె షేక్షావలి కూడా తెలుగు దేశం పార్టీలో చేరనున్నారని తెలిపారు. తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి న, మాతృ సంస్థ అయిన టిడిపిలోకిచేరడం ఆనందంగా ఉందన్నారు. ఎంతో అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు, రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా వుండడం ప్రజల అదృష్టమని, అలాగే ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వ ర్యంలో నియోజక వర్గం పురోభివృద్ధి సాధిస్తుందని ఆశిస్తున్నానని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి అన్నారు.

# పాత గొడవల నేపథ్యంలో ఇరు వర్గాల ఘర్షణ



### - 8 మందికి తీవ్ర గాయాలు

అగ్ని న్యూస్,కంభం (జనవరి 06):

బేస్తవారిపేటలో సోమవారం పాత గొడవల నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘటనలో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. గతంలో జరిగిన ఒక చిన్న గొడవ కారణంగా ఇరువర్గాలు కత్తులు, బీరు సీసాలతో దాడులు చేసుకున్నారు. తీవ్రంగా గాయపడ్డ వారిని 108 అంబులెన్సులో కంభం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తరలించారు. జరిగిన సంఘటనపై బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## ఎదుర్రాళ్ళపాడు వద్ద

# రోడ్డు ప్రమాదం

### - మహిళ మృతి




అగ్ని న్యూస్,కొనకనమిట్ల (జనవరి 06):

కొనకనమిట్ల మండలంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదం లో మహిళ మృతి చెందింది. ఎదురాళ్లపాడు దగ్గర మహిళను, కారు ఢీకొనడంతో నాగమ్మ అనే మహిళ అక్కడికక్కడే రక్తపు మడుగులో మృతి చెందింది. నాగమ్మ అనే మహిళను ఢీకొన్న అనంతరం కారు పొలాల్లోకి దూసుకెళ్ళింది. కారులో ప్రయాణిస్తున్న వారికీ ప్రమాదం తప్పింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నేటి నుంచి మూడు రోజుల పాటు విద్యుత్ ట్యారిఫ్లపై ప్రజాభిప్రాయ సేకరణ



### - విద్యుత్ శాఖ ఈఈ నాగేశ్వరరావు

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 06): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ మార్కాపురం డివిజన్ ఆఫీస్ కార్యాలయంలో ఈనెల 7, 8, 10వ తేదీ లలో 2025-26 సంవత్స రానికి గాను విద్యుత్ టారిఫ్లపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మార్కాపురం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి.నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ఏపీ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఆధ్వర్యంలో ఈనెల 7, 8, 10వ తేదీలలో విజయవాడ,కర్నూలు సెంటర్ల నుండి భౌతికంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు, సాయంత్రం 2:00 గంటల నుండి 4:30 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్కాపూర్ డివిజన్ ఆఫీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వినియోగదారులు విద్యుత్ టారిఫ్ లపై ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనవచ్చు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనదలచిన వారు మార్కాపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయంలో తమ పేరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

## రాయవరం చెరువు లో ఆక్రమణలు తొలగింపు

మొదటి పేజి తరువాయి



అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 06): మండలం లోని రాయవరం చెరువులో అధికారులు ఆక్రమణలు తొలగించారు. గత కొన్నేళ్లుగా వైకాపా నేతలు, చెరువులో ఇటుక బట్టీల వ్యాపారం చేస్తున్నారు. ఆక్రమణపై ఇటీవల స్థానికులు రెవెన్యూ అధికారులకు పిర్యాదు చేయడంతో ఆక్రమణలు తొలగించాలంటూ రెవెన్యూ అధికారులునోటీసులు అందజేశారు. అయినా తొలగించక పోవడంతో సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్, తహశీల్దార్ చిరంజీవి లు సోమవారం నేరుగా రంగంలోకి దిగారు. ప్రొక్లైన్ తో ఇటుకల బట్టీలను తొలగించారు.

## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ లో రాగి వైరు చోరీ

### - పట్టించుకోని అధికారులు



అగ్ని న్యూస్,పొదిలి (జనవరి 06):

ఇటీవల పొదిలి పరిసర ప్రాంత గ్రామాల్లో రాత్రి వేళల్లో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను  ధ్వంసం చేసి రాగి వైర్లను అపహరించుకు పోతున్నారు. ఇప్పటికే ఇటీవల పొదిలి, కొనకనమిట్ల మండలాల్లో ట్రాన్స్ఫార్మర్ల రాగి వైర్లు దొంగతనాలకు పాల్పడుతున్న వారిని కొంతమందిని గుర్తించి వారిపై కేసు లునమోదు చేయడం కూడా జరిగింది.కానీ రాగి వైర్ల దొంగతనాలు మరలా యధావిధిగా జరుగుతున్నాయి. గత నాలుగు రోజుల క్రితం ఒంగోలు రోడ్ లోని యర్రమోతు వెంకటేశ్వర్లు హాస్పిటల్ సమీపం దర్గా రోడ్లో రైస్ మిల్లు వద్ద ఐదు లక్షల విలువచేసే ట్రాన్స్ఫార్మర్ను దొంగలు ధ్వంసం చేసి అందులోని రాగి వైర్లను అపహరించక పోయారు. ఈ విషయంపై ఆ ప్రాంతాలు చెందినవారు విద్యుత్ శాఖ అధికారులకు తెలియపరచగా ట్రాన్స్ఫర్ను పరిశీలించి వెళ్లిపోయారు. ప్రభుత్వానికి చెందిన విలువైన వస్తువు ధ్వంసం అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ విషయంపై పలువురు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా ఆ రోడ్లో రాత్రి వేళలో ఖాళీగా ఉన్న మిల్లు పరిసర ప్రాంతంలో మద్యం ప్రియులు మద్యం సేవించి వారి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ప్రజల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆయా ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## అబాకస్ పోటీలలో రాష్ట్ర స్థాయికి చేరుకున్న వాసవి విద్యార్థులు



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 06):

స్థానిక వాసవి విద్యానికేతన్ విద్యార్థులు విశ్వం ఎడ్యూటెక్ వారు ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి అబాకస్ పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు ప్రిన్సిపల్ డైరెక్టర్ కె రంగయ్య తెలిపారు. సీనియర్స్ విభాగంలో ఎస్ నాగచైతన్య ప్రథమ స్థానంలో, అలాగే జూనియర్ విభాగంలో సిహెచ్ దక్షిత అబ్బురపరిచే విధంగా ఐదు నిమిషాలలో చేయాల్సిన విజువలైజేషన్ కాన్సెప్ట్ లో కేవలం 2.45 ని.లోనే పూర్తి చేసి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో రాష్ట్రస్థాయికి ఎంపికైందని తెలిపారు. అలాగే పివి నాగచైతన్య స్టార్ జూనియర్ స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి ప్రశంసలు పొందినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రంగయ్య విశ్వం ఎడ్యూటెక్ వారు నిర్వహించిన పోటీలలో మొత్తం 26 పాఠశాలలు నుండి 750 మందిలో వాసవి విద్యానికేతన్ విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం ఆనందించదగ్గ విషయం అని తెలిపారు.ఈ ఆయన తీసుకువచ్చిన అబాకస్ ట్రైనర్స్ అయిన ఉపాధ్యాయులను అభినందించారు. ఏవో రంజిత్ విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

## గొట్లగట్టు లో రెవెన్యూ సదస్సు




అగ్ని న్యూస్,కొనకనమిట్ల (జనవరి 06):

మండలంలోని గొట్లగట్టు గ్రామంలో సోమవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ సుఖదేవ్ మాట్లాడుతూ గొట్లగట్టు గ్రామంలో పేద ప్రజలకు ఇళ్లస్థలాలు కావాలని, గ్రామంలో స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని తహసిల్దార్ ఆవుల సురేష్ ను కోరడం జరిగింది.తహసిల్దార్  అప్పటికప్పుడు గ్రామ చిత్రపటం ద్వారా ప్రభుత్వ భూములను గుర్తించి సర్పంచ్ కు చూపించి సదరు సమస్యను త్వరగతిన పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. రెవెన్యూ సదస్సులో గొట్లగట్టు గ్రామము బుడంకాయలపాడు గ్రామము  లకు సంబంధించి మొత్తం 22 అర్జీలు రావడం జరిగింది. అందులో అక్కడికక్కడే 5 అర్జీలు పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్  వెంట మండల సర్వేయర్ రాజశేఖర్, గ్రామ సర్వే కాంతారావు,గ్రామ రెవెన్యూ అధికారి ఎన్ ఎన్ వి దిలీప్ కుమార్, మంద రమేష్, పునుగొటి రాణా ప్రతాప్ రెడ్డి, వివి సుబ్బయ్య, గ్రామ సర్పంచి సుఖదేవ్, నాయకులు గ్రామ పెద్దలు పరిటాల సుబ్బయ్య, మండల కన్వీనర్ మోరపోయిన బాబురావు, జవ్వాజి భాషాపతి నాయుడు, తాటి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కనకం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో  మీ ఇష్టమైన వారికి జన్మదిన  శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# సమాజ సేవలో అవోపా




అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 06):

అవోపా (ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాచపూడి పుల్లయ్య ట్రస్ట్ భవనం నందు పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య పేదలకే కాకుండా దేవాలయాల వద్ద ఉండే బీదలకు కూడా దుప్పట్లు ఇవ్వడం జరిగింది. 50 మందికి పైగా బీదలకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరము సమాజ సేవ కార్యక్రమాలకు దాదాపు రెండు లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరుగుతుందని అధ్యక్షులు చీదెళ్ల లక్ష్మణరావు తెలియజేశారు. అవోపా సభ్యుల సహకారంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని సెక్రటరీ గుడిపాటి వెంకట సుబ్రహ్మణ్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సూరే వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ సి హెచ్ వి సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, రామ సుబ్బారావు, చలమయ్య, రఘువీరా, సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, శేషఫణి సభ్యులు పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేశారు.

# తల్లికి వందనం అంటూ పంగనామాలు



## - కూటమి సర్కార్ పై వైసీపీ మైనార్టీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శ

అగ్ని న్యూస్,మార్కాపురం (జనవరి 06):

తల్లికి వందనం పథకం అప్పుడు అమలు చేస్తాం,ఇప్పుడు అమలు చేస్తాం అంటూ ఊరిస్తూ కూటమి సర్కార్ ప్రజలకు పంగనామాలు పెట్టేందుకు సిద్ధమవుతోందని వైసిపి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. వైయస్ జగన్ కంటే మెరుగైన పథకాలు తీసుకొస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చినా కూటమి అధికారంలోకి వచ్చాక చేతులెత్తేసి ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. జగన్ కంటే మెరుగైన సంక్షేమం అందిస్తారని ఆశించిన ప్రజలు కూటమికి ఓటేశారని ఆయన తెలిపారు. కానీ సంక్షేమం అంటే వైసిపి ప్రభుత్వంతోనే సాధ్యమని తాజాగా స్పష్టమవుతోందని ఆయన వెల్లడించారు. మోసం చేసిన కూటమి సర్కార్ కు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తల్లికి వందనం ఎప్పుడు అమలు చేస్తారో కుటుంబంలో ఎంత మందికి అమలు చేస్తారో స్పష్టత ఇవ్వాలని తెలిపారు.




# ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర ఆర్టిఐ విభాగం అడ్వైజర్ గా తిప్పన బోయిన

అగ్నిన్యూస్,మార్కాపురం (జనవరి6):

ప్రజా సంకల్ప వేదిక గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయం పరిధిలో ఆర్టిఐ విభాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టిఐ అడ్వైజర్ గా మార్కాపురం టౌన్ లోని శివాజీ నగర్ నాలుగో లైన్ లో నివసిస్తున్న తిప్పన బోయిన మల్లికార్జున ను నియమించినట్లు ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర అధ్యక్షులు మదిరే రంగ సాయి రెడ్డి ప్రకటించారు. సోమవారం మదిరే రంగసాయి రెడ్డి మీడియాకు విడుదల చేసిన ఒక లేఖలో రాష్ట్ర కమిటీ లో పలు కీలకపదవులు ప్రచురించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ఆర్టిఐ విభాగంలో రాష్ట్ర ఆర్టిఐ అడ్వైజర్ గా ప్రకటించారు. ఈ క్రమంలో తిప్పన బోయిన మల్లికార్జున ను నియమించినట్లు తెలిపారు. రాష్ట్ర పరిధిలో జరుగుతున్న అవినీతి కార్యకలాపాలపై అవినీతికి పాల్పడుతున్న అధికారులపై ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ఆర్టిఐ అడ్వైజర్ గా నియమితులైన తిప్పన బోయిన మల్లికార్జున మాట్లాడుతూ ఇంతటి బాధ్యతను తనపై నమ్మకముతో అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు మదిరే రంగ సాయి రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పరిధిలో అవినీతిని నిర్మూలించేందుకు శాయశక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు.తన నియామకానికి సహకరించిన ప్రజాసంకల్ప వేదిక సభ్యులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు

# వైసీపీ కి రాజీనామా చేసిన మున్సిపల్ కౌన్సిలర్లు !



అగ్ని న్యూస్, మార్కాపురం (జనవరి 06):

మార్కాపురం పట్టణానికి చెందిన పలువురు వైసీపీ కౌన్సిలర్లు, వైకాపా కి రాజీనామా చేస్తున్నట్లు ఒక సమావేశంలో ప్రకటించారు. భవిష్యత్ కార్యక్రమం త్వరలో ప్రకటిస్తామని వారు తెలిపారు. రాజీనామా చేసిన కౌన్సిలర్లలో 27 బ్లాక్ కౌన్సిలర్ కస్సెట్టి నగేష్ కుమార్, 28 బ్లాక్ కౌన్సిలర్ కరిమున్నీసా, 31 బ్లాక్ కౌన్సిలర్ షేక్ నాసర్ వలి, తదితరులు ఉన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
07 మంగళవారం , జనవరి 2025

## ఎస్సీ వర్గీకరణ కమీషనర్ ను కలిసిన మాల మహానాడు ప్రతినిధులు





అగ్ని న్యూస్, ఒంగోలు (జనవరి 06):

ఒంగోలులో ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్ కమిటి కమీషనర్ రాజీవ్ రంజాన్ మిశ్రా ను మార్కాపురం మాల మహానాడు జెఏసి ప్రతినిధులు సోమవారం కలిశారు నందం శేఖర్, జనుమాల నాగయ్య, నూతలపాటి రాజు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ క్రిమిలేరు పద్ధతిని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిలుపుదల చేయాలని కోరడం జరిగింది. ఆగస్టు ఒకటి 2024లో గౌరవ సుప్రీంకోర్టు  ధర్మాసనం ఏడుగురు కమిటీతో కూడిన బెంచ్ ఆర్టికల్ 341 కి వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ఇది పూర్తిగా రాజ్యాంగానికి విరుద్ధమని 1997 ఎస్సీ వర్గీకరణ కు జస్టిస్ రామచంద్రారాజు సిఫారసులు ప్రామాణికంగా తీసుకున్నామన్నారు కానీ జస్టిస్ రామచంద్ర రాజు సిఫారసులను జాతీయ ఎస్సీ కమిషన్ కొట్టి వేసింది అని రాజీవ్ రంజాన్ మిస్రా కమిటీకి తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భూపతి, మూల జోర్న్, తూమాటి అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్‌టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :


## ఎస్సీ వర్గీకరణ కమీషన్ ను కలిసేందుకు వెళ్ళిన మాల మహానాడు ప్రతినిధులు



అగ్ని న్యూస్, త్రిపురాంతకం (జనవరి 06):

ఒంగోలు కు వచ్చిన ఎస్సీ వర్గీకరణ వన్ మ్యాన్ కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా ని కలవటానికి 10 కార్లలో త్రిపురాంతకం పట్టణ అంబేద్కర్ కాలనీ  " మాల మహా నాడు " నాయకులు, అంబేద్కర్ యూత్ నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు ఒంగోలు బయలు దేరి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్ లను కమీషన్ దృష్టి లో పెడతామని చెప్పారు.

## శ్రీశైలంలో చిరుత పులి కలకలం



(అగ్ని ప్రతినిధి, శ్రీశైలం)

శ్రీశైలంలో చిరుత పులి కలవరపెడుతోంది. పాతాళగంగ మెట్ల మార్గంలోని పూజారి సత్యనారాయణ ఇంట్లో అర్ధరాత్రి చిరుత సంచరించడం కలకలం రేపింది. రాత్రి చిరుత ఇంట్లోకి వచ్చినట్లు సీసీ కెమెరాలో రికార్డైన దృశ్యాలను ఉదయాన్నే చూసిన పూజారి కుటుంబం షాక్కు గురైంది. కొద్ది నెలలుగా శ్రీశైలం పరిసరాల్లో చిరుతపులి సంచరిస్తోందని స్థానికులు తెలిపారు. అటవీ శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## మెగా ఆధార్ క్యాంప్ లు నిర్వహించాలి



అగ్ని న్యూస్, ఒంగోలు( జనవరి 06):

0-6 పిల్లల అధార్ ఎన్రోల్మెంట్ తప్పని సరిగా చేయించాలని,ఐసిడిఎస్ సీడీపీఓలు కీలకంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. పిల్లలను వారి తల్లి దండ్రుల డాక్యుమెంట్స్ సర్వీస్ ప్రొవిదెర్స్ గౌస్ సి ఎస్సిఇండియా పో ప్రైవేట్ సంస్థలను భాగస్వామ్యం చేసుకొని 0-6 ఇయర్స్ ఎన్రోన్మెంట్ , అలాగే బుధువారం ఆధార్ ఎన్రోల్మెంట్ పిల్లలు ఎక్కడైతే తక్కువగా ఉన్నా అక్కడ మెగా ఆధార్ మేళా నిర్వహించాలని అధికారులకు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో జడ్పీ సీఈఓ  పీపీ , ఐసీడ్స్ , డోపో తధితరులు పాల్గొన్నారు.


V GROW
DEVELOPERS
సిరి క్షేత్రం
తక్కువ పెట్టుబడి.. ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...
60 ఎకరాల విస్తీర్ణంలో
గజం కేవలం
746/-
రూపాయిలు మాత్రమే
మార్కాపురం మునిసిపాలిటి కి మరియు తర్లుపాడు మండల
కేంద్రానికి చేరువలో ఉన్న ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్
మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822
30 అడుగుల రోడ్లతో, మెరుగైన సదుపాయాలతో, రెండు వైపులా హైవేని
కనెక్ట్ చేసే ఆర్ & బి రోడ్లను కలిగిన ఏకైక ఎర్ర చందనం ఫార్మ్ ల్యాండ్ వెంచర్.
కంపెని డైరెక్టర్స్: మేడం సత్యనారాయణ,
దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జవ్వాజి సాయికృష్ణ


KAMALA GROUP OF EDUCATIONAL INSTITUTIONS MARKAPURAM
KAMALA HIGH SCHOOL
Affiliated to CBSE, New Delhi
(Markapur, Prakasam (Dt), A.P - 523316)
SRI . P.PAVAN KUMAR
Sec & Correspondent
Affiliation No : 130707
ADMISSIONS OPEN NOW
9052410099
9121214830
FIRST EVER AFFILIATED CBSE
SCHOOL IN MARKAPUR DIVISION
TOP CLASS INFRASTRUCTURE
BASKETBALL COURT
SKATING RINK
AUDITORIUM
ACTIVITY ROOMS
COMPUTER LAB
COMPOSITE LAB
LIBRARY
DIGITAL CLASSROOMS
INDIVIDUAL DIGITAL LOCKERS FOR STUDENTS
SOLAR POWERED CAMPUS
WE SET WE FOLLOW STANDARDS
FACILITIES
NCC
Technology Enabled
Safe Transport
Semi Residential
MR.S.I.SHAREEF.M.A.,M.ED
PRINCIPAL
35+ Years of International Experience
CBSE Appointed Mentor
Led student Delegations to NASA
Committed towards All-Round Development of students
Admissions Open
9052410099
9121214830
ONLY FEW SEATS LEFT
CBSE CURRICULUM - NURSERY TO GRADE X
CBSE Curriculum | Quality Education | Good Infrastucture | Student Progression Tracker | Parent-Teacher Interactions
(Markapur, Prakasam (Dt) A.P - 523316)
www.kamalaeducation.org







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)